వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం సుభిక్షం

- హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి
- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన
- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...'కు జనం జేజేలు


మాట్లాడుతున్న ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు


సభకు హాజరైన మహిళలు, స్థానికులు

తాటిచెట్లపాలెం: రాష్ట్రం బాగుండాలంటే.. ప్రజలంతా ఆనందంగా జీవించాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే పరమావధిగా అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే... కార్యక్రమం పండగలా ప్రారంభమైంది. కె.కె.రాజు ఆధ్వర్యంలో ముందుగా 42వ వార్డు రైల్వే న్యూకాలనీకి భారీ బైక్ ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం 232 సచివాలయంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును స్థానిక కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జగన్నాథపురంలోని మూడు గుళ్ల వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు కె.కె.రాజు పాదయాత్రగా చేరుకున్నారు. మూడు గుళ్ల సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. 2024లో మళ్లీ ఆయననే ముఖ్యమంత్రిగా గెలిపించుకుని రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క కుటుంబానికి ఈ ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందన్నారు. కడుపులో ఉన్న బిడ్డ మొదలు.. పండు ముసలి వరకు జగనన్న సంక్షేమ ఫలాలు అందుకున్నారని తెలిపారు. ఇదే విధంగా ముమ్ముందు కూడా జరగాలంటే, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ప్రజలంతా గెలిపించాలని కె.కె.రాజు పిలుపునిచ్చారు. సభలో అధిక సంఖ్యలో జనం పాల్గొని సీఎం వైఎస్ జగన్‌కు జేజేలు పలికారు.

భారీ బైక్ ర్యాలీ

సీతమ్మధార: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో గురువారం బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయం నుంచి రైల్వే న్యూకాలనీ 232 సచివాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి ఇచ్చిన హామీలను తూ.చా. తప్పకుండా అమలు పరిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. 2024లో మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ససపల చంద్రమౌళి, జీవీఎంసీ డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షుడు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోకు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్టీ మండల అధ్యక్షుడు అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్, పి.ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్.శశికళ, కో ఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు, రాష్ట్ర నాయకులు బొడ్డేటి కాశీవిశ్వనాథ్, కిరణ్‌రాజు, పార్టీ మండల అధ్యక్షులు జి.వి.రమణి, కృష్ణారావు, జిల్లా నాయకుడు పీలా ఉమారాణి, పీలా వెంకటలక్ష్మి, ఎం.లక్ష్మి, ఆళ్ల శివగణేష్, వార్డు అధ్యక్షులు షేక్ జుబేర్, పైడి రమణ, పి.సునీత, దుప్పలపూడి శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, నీలి రవి, మురళీకృష్ణారెడ్డి, అమర్‌రెడ్డి, వసంతల అప్పారావు, సీనియర్ నాయకులు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న కె.కె.రాజు

జిల్లా ప్రగతిపై సదస్సు నేడు

మహారాణిపేట: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏయూ అలుమ్ని హాలులో 'ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి–విశాఖపట్నం జిల్లా ప్రగతి'అనే అంశంపై సదస్సు జరగనుంది. వివిధ రంగాల్లో నిష్ణాతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించనున్నట్టు ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖ అధ్యక్షుడు పి.నారాయణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగార్థులకు క్విజ్ పోటీలు


విజేతలతో క్విజ్ మాస్టర్ సూర్యారావు

సీతంపేట: ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో గురువారం ఉద్యోగార్థులకు పోటీ పరీక్షల నమూనా క్విజ్ పోటీలు జరిగాయి. గ్రంథాలయ సభ్యులు, బీవీకే, ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు. వర్తమాన అంశాలు, చరిత్ర, ఆర్థిక విజ్ఞాన శాస్త్రం, భూగోళ శాస్త్రం, రాజ్యాంగం తదితర అంశాలపై 8 వృత్తాల్లో 60 వరకు ప్రశ్నలు అడిగారు. లైబ్రేరియన్ దుర్గారాణి మాట్లాడుతూ ఈ పోటీల్లో విజేతలకు ఈ నెల 14న జరిగే గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఇటువంటి క్విజ్ పోటీలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విజేతలను ఆయా కళాశాలల అధ్యాపకులు అభినందించారు. పోటీలకు డాక్టర్ డి.వి.సూర్యారావు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు.

క్లుప్తంగా

రూ.80 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణం


రామచంద్రానగర్‌లో పనులు ప్రారంభిస్తున్న కె.కె.రాజు, బాణాల శ్రీనివాసరావు

సీతంపేట: జీవీఎంసీ 44వ వార్డు రామచంద్రానగర్‌లో రూ.80 లక్షలతో బీటీ రోడ్లు నిర్మించనున్నారు. ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు గురువారం ఉదయం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సీతారాములు, దుర్గాప్రసాద్, సన్యాసిరావు, కన్నప్పడు, మహేష్, రాజు, గోపి, వెంకట్, మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రైతుబజార్ స్టాళ్లకు డ్రా


స్టాల్ టోకెన్ అందిస్తున్న యాసిన్

సీతమ్మధార: రైతుబజార్‌లో నాణ్యమైన సరకులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ యాసిన్ సూచించారు. గురువారం ఆయన పర్యవేక్షణలో సీతమ్మధార రైతుబజార్‌లోని స్టాళ్లకు డ్రా తీసి రైతులకు కేటాయించారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, బోర్డుపై ఉన్న ధరలకే కూరగాయలు, ఇతర సరకులు విక్రయించాలని వ్యాపారులకు సూచించారు. కార్యక్రమంలో రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ కొండబాబు, సహాయకుడు సతీష్ పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల కరపత్రికావిష్కరణ


కరపత్రికను ఆవిష్కరిస్తున్న లైబ్రేరియన్ పద్మజ, విద్యార్థులు

మురళీనగర్: మురళీనగర్ మహిళలు, పిల్లల శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కరపత్రికను గురువారం గ్రంథాలయంలో లైబ్రేరియన్ వై.పద్మజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు, పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు 20వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సింహగిరిపై ట్రాఫిక్ పోలీస్ అవుట్ పోస్ట్ కేంద్రం



అవుట్ పోస్ట్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఈవో, సీఐ

సింహాచలం: సింహగిరిపై ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ అవుట్ పోస్టు కేంద్రాన్ని గురువారం సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ మాట్లాడుతూ సింహగిరిపై మే ఐ హెల్ప్ యు కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం నుంచి మైకు ద్వారా వాహనాల నియంత్రణ, పార్కింగ్ ప్రదేశాలు, తదితర అంశాలను భక్తులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, సువ్వాడ శ్రీదేవి, ముదుండి రాజేశ్వరి, దేవస్థానం ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు పాల్గొన్నారు.

14 నుంచి కార్తీక మాసోత్సవాలు


వివరాలు వెల్లడిస్తున్న ఈవో శేఖర్‌బాబు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ అప్పలరెడ్డి

సీతమ్మధార: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 14 నుంచి డిసెంబర్ 13 వరకు కార్తీక మాసోత్సవాలు(నిత్య అభిషేకాలు, పూజలు) నిర్వహిస్తున్నట్లు ఈవో పైలా శేఖర్‌బాబు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ నక్క అప్పలరెడ్డి తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. 14వ తేదీ మంగళవారం ఆకాశదీపంతో కార్తీక మాసం ప్రారంభమవుతుందన్నారు. 17న నాగులచవితి, 20న అష్టమి సందర్భంగా ఆలయంలో మొదటి కార్తీక సోమవారం అభిషేకాలతోపాటు విశేష పూజలు జరుగుతాయని చెప్పారు. 23న ఏకాదశి పూజలు, 24న ద్వాదశి క్షీరాబ్ది పూజలు, 26న జ్వాలా తోరణం, 27న రెండో సోమవారం పూజలు, డిసెంబర్ 4న మూడో సోమవారం పూజలు, 8న సహస్ర ఘటాభిషేకం, 11న నాలుగో సోమవారం పూజలు, 13న మార్గశిర పాడ్యమి పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మొదటి సోమవారం ఉదయం 4 గంటల నుంచి పూజలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధాన అర్చకుడు రామారావు శర్మ మాట్లాడుతూ మొదటి సోమవారం ఉదయం 4 గంటలకు ధర్మకర్తల అభిషేకం, 6 గంటల నుంచి భక్తులచే విశేష పూజలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

సీతమ్మధార: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం సీతమ్మధార రైతుబజార్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రైతుబజార్‌కు వచ్చిన వినియోగదారులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా బీపీ, జ్వరం, కీళ్లనొప్పులు, తలనొప్పి నివారణ మందులు పంపిణీ చేశారు. వైద్యురాలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం


సుభాష్

సీతమ్మధార: ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా.. మేఘవరం సుభాష్ అనే వ్యక్తి భార్య సాహిణి షర్మిల, ఇద్దరు పిల్లలతో కలిసి రైల్వే న్యూకాలనీలో నివసిస్తున్నాడు. ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. కరోనా వచ్చినప్పటి నుంచి ఇంటి వద్ద నుంచి వర్క్‌చేస్తున్నాడు. అక్కయ్యపాలెం దాలిరాజు సూపర్ మార్కెట్ రోడ్డులో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు. రోజూ తన భార్య ఇంటి పని పూర్తి చేసుకొని వచ్చేంత వరకు అతడు షాపు చూసుకునేవాడు. ఎప్పటిలాగే ఈ నెల 7వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో భార్య సాహిణి మెడికల్ షాప్‌కు వచ్చేసరికి భర్త కనిపించలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లకు వెళ్లి అడగ్గా ఆచూకీ తెలియకపోవడంతో ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ రమణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి క్షణం.. ప్రజాహితం


అవ్వతో మాట్లాడుతున్న కె.కె.రాజు

మద్దిపాలెం: ప్రతి క్షణం ప్రజాహితం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతోందని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ 50వ వార్డు 294 సచివాలయం పరిధి మాధవధారలో గురువారం కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజల కోసమే పాటుపడుతున్నారన్నారు. ప్రజలందరి సహకారం ఆయనకు ఉండాలని కోరారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనే కొనసాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పైడి కృష్ణారావు మాస్టర్, వార్డు అధ్యక్షురాలు సునీత, జేసీఎస్ కన్వీనర్ అమర్‌రెడ్డి, 50వ వార్డు నాయకులు ఏవీఎస్ రాజు, పొన్నాడ అప్పారావు మాస్టరు, నారాయణ స్వామి, ఎం.సునీల్, రత్నం, ధనుంజయ్, శివాజీ, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పటిష్ట చర్యలతోనే రైల్వే భద్రత



సెమినార్‌లో మాట్లాడుతున్న ఏఐఎల్ఆర్ఎస్‌ఏ ప్రధాన కార్యదర్శి కె.సి.జేమ్స్

కంచరపాలెం: రైల్వే భద్రత అంశాలపై ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఏఐఎల్ఆర్ఎస్ఏ) ఆధ్వర్యంలో గురువారం కంచరపాలెం బొట్టా నర్సింగరావు భవనంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.సి.జేమ్స్ మాట్లాడుతూ ఇటీవల కేపీఎల్–ఏఎల్ఎం సెక్షన్ మధ్య పలాస–రాయగడ ప్యాసింజర్‌లు ఢీకొన్న సంఘటన అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ విషాద ఘటన తర్వాత రైల్వేలో భద్రత అనేది ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన రైల్వే ఉద్యోగులతోపాటు ప్రయాణికులకు సంతాపాన్ని తెలియజేశారు. ప్రమాదానికి గల కారణాలేమిటో కాకుండా.. ఎవరు బాధ్యులన్న ఉద్దేశంతో రైల్వే అధికారులు ప్రమాదాలపై ఆరా తీస్తున్నారన్నారు. జోనల్ అధ్యక్షుడు ఎస్.కె.చౌబే, కార్యదర్శి బోలేనాథ్ మాట్లాడుతూ సేఫ్టీ కేటగిరీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోవడంతో సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వే యంత్రాంగం, ప్రభుత్వం వెంటనే పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కుమార్, జగన్, పబ్లిక్ సెక్టార్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల కన్వీనర్ రెడ్డి వెంకటరావు, ఏఐఎల్ఆర్ఎస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.వి.ఎస్.రాజు ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్నోడు, పాణిగ్రాహి, హరికృష్ణ, సంతోష్, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయుర్వేద దినోత్సవం

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్రం సంచాలకుడు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు.భానుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఆయుష్ మంత్రిత్వ శాఖ ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 10న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం, ప్రత్యేక ప్రసంగాలు, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు.

నిబంధనల మేరకే బాణసంచా విక్రయాలు


స్టాళ్లు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వెస్ట్ ఏసీపీ నరసింహమూర్తి

మద్దిపాలెం: దీపావళి పండగ నేపథ్యంలో బాణసంచా విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి అన్నారు. బిర్లా జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన దీపావళి స్టాళ్లను కంచరపాలెం ఐదో పట్టణ సీఐ ఎస్.సాయి, ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. స్టాళ్ల నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో 14, గోపాలపట్నంలో 15, ఎయిర్‌పోర్టు జోన్‌లో 11, కంచరపాలెంలో 7 స్టాళ్లకు సంబంధించి దరఖాస్తులు చేశారని, నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రికల్, జీవీఎంసీ, ఫైర్ సేఫ్టీ ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని చెప్పారు. దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, 200 లీటర్ల కెపాసిటీ గల డ్రమ్ములో నీరు నిల్వ ఉంచి, 2 బకెట్లతో ఇసుక అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ ఉండాలని సూచించారు. అనధికార బాణసంచా విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందన్నారు. విద్యుత్ సరఫరాకు నాణ్యమైన తీగలు వాడాలని సూచించారు. నిరంతర పర్యవేక్షణకు సంబంధించి ఒక సీఐ, ఎస్ఐతో పాటు పది మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

15 కిలోల గంజాయి స్వాధీనం


పోలీసుల అదుపులో గంజాయితో నిందితుడు

సీతమ్మధార: గుట్టుచప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని ద్వారకా పోలీసులకు అప్పగించారు. వివరాలిలా.. ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాటాకీస్ రోడ్డులో గల ప్రభుత్వ కంటి ఆస్పత్రి సమీపంలో గుజరాత్‌కు చెందిన రాహుల్ షీఖా బ్రిందబాన్.. ఒడిశాలోని బరంపురానికి చెందిన దీపక్ వద్ద గంజాయి కొనుగోలు చేసి కేరళకు తరలించేందుకు విశాఖ రామాటాకీస్ వద్ద అనుమానస్పదంగా కనిపించడంతో అటువైపు వెళ్తున్న టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది అతడి వివరాలు సేకరించారు. బ్యాగులు తనిఖీ చేయగా.. 15 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించిన పోలీసులు దాంతోపాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ద్వారకా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఫిఫ్త్ టౌన్ పరిధిలో 4 కేజీల పట్టివేత

మద్దిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తుల నుంచి నాలుగు కేజీల గంజాయి పట్టుకున్న ఘటన బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. కేరళ రాష్ట్రానికి చెందిన అఖిల్ బాబు, స్టాన్యుయల్ పీటర్ కలిసి కేరళ వెళ్లేందుకు రైలు ఎక్కడానికి వెళ్తున్న క్రమంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సమాచారం తెలుసుకుని వారిని జ్ఞానాపురం రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయి, ఒక సెల్‌ఫోను స్వాధీనం చేసుకుని, ఇద్దరిని కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. సీఐ ఎస్.సాయి కేసు నమోదు చేసి ఇద్దరిని గురువారం రిమాండ్‌కు తరలించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

మురళీనగర్: సూర్యానగర్ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్–2 ఆపరేషన్, ఈఈ బి.కె.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సత్యానగర్, సాయిరాం నగర్, ఎంకే గార్డెన్, పీఆర్ గార్డెన్, పాస్‌పోర్ట్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల వెనుక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కారా మాస్టార్ కథలు రాసింది విశాఖలోనే..


మాట్లాడుతున్న డి.వి.సూర్యారావు

సీతంపేట: ఈ ఏడాది కారా మాస్టార్ శత జయంతి సంవత్సరమని అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు పేర్కొన్నారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో అరసం విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రచయిత కాళీపట్నం రామారావు కథలు – సమాలోచన అంశంపై సాహిత్య సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారా మాస్టార్ ఎక్కువ కాలం లెక్కల మాస్టారుగా పనిచేశారని, ఆయన విశాఖలోనే ఎన్నో కథలు రాశారని గుర్తు చేశారు. అందుకనే అరసం ఈ సభ తలపెట్టిందన్నారు. డాక్టర్ డి.వి.సూర్యారావు మాట్లాడుతూ కారా మాస్టార్ కథల మాదిరిగానే ఆయన వ్యక్తిత్వం కూడా ఎంతో ఉన్నతమైనదన్నారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ ఆయన చిత్రించిన జీవన చిత్రాలు ఎంతో అరుదైనవని, పాత్రలు మాట్లాడే భాష ప్రాంతీయ పలుకుబడులు కథల్లో విషయాలు సామాన్య ప్రజల జీవితాలను కళ్లకు కట్టినట్టు ఉంటాయని ప్రశంసించారు. విశాఖ వర్మ మాట్లాడుతూ ఇతర కథకులకు కారా మాస్టార్‌కు గల వైవిధ్యాన్ని వివరించారు. మేడా మస్తాన్‌రెడ్డి, శేఖరమంత్రి ప్రభాకర్, అడపా రామకృష్ణ, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, కారా మాస్టార్‌తో గల అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అరసం కార్యదర్శి పి.శ్యామసుందర్, డాక్టర్ క్షేత్రపాల్ రెడ్డి, ఎస్.మురళి, పి.ఎ.రాజుబొట్ల అప్పారావు, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

20 మంది మందుబాబులకు జరిమానా

సీతమ్మధార: ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందిని ఐదో స్పెషల్ మెట్రోపాలిటిన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా.. ఒక్కొక్కరికీ రూ.4 వేల నుంచి రూ.9 వేల వరకు జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం 20 మందికి రూ.1.42 లక్షలు ఫైన్ వేశారు. ఆరిలోవ, నెహ్రూ నగర్‌కు చెందిన వాసు(ఆటో=39 యూజే 4132)కు ఎనిమిది రోజుల జైలు శిక్ష విధించారు. శివాజీపాలేనికి చెందిన వంగర సతీష్ దొర(ఆటో–ఏపీ39 యూఎం 9710)కు ఏడు రోజులు జైలు శిక్ష విధించారు.

డిసెంబర్‌లో కోటి ఒత్తుల దీపోత్సవాలు


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సార్వ పీఠాధిపతి ప్రభాకర్ యోగి

సింహాచలం: విరాట్ హిందూ సంఘ ఆధ్వర్యంలో డిసెంబర్ 8,9,10 తేదీల్లో సింహాచలంలో కోటి ఒత్తుల దీపోత్సవాలు నిర్వహిస్తున్నట్టు విశాఖకు చెందిన హిమాలయ సార్వ పీఠాధిపతి ప్రభాకర్ యోగి తెలిపారు. సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి తొలిపావంచా వద్ద కార్యక్రమాల వివరాల కరపత్రాన్ని ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనాతన భారతీయ ధర్మాన్ని రక్షించుకునే క్రమంలో శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి తొలిపావంచా వద్ద, హవేలీ గ్రౌండ్‌వద్ద, వరాహపుష్కరిణి వద్ద కోటి ఒత్తుల దీపోత్సవ మహోత్సవాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. డిసెంబర్ 8న నగరంలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయం నుంచి సింహాచలంలోని తొలిపావంచా వరకు భారీ ఎత్తున భారీకలశ యాత్ర నిర్వహిస్తామన్నారు. విరాట్ హిందూ సంఘ ప్రతినిధులు మీసాల రవీంద్ర, పూడిపెద్ది శర్మ, నమ్మి రాజగోపాల్, భీశెట్టి నాగభూషణం, కాళ్ల జగన్‌మోహన్, ఆర్.జయరాజ్, బూరాడ సాయి రోజా, జ్యోతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.